అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం 16 ఏప్రిల్ 2023

అవగాహనతో అగ్నిప్రమాదాల నివారణ

నవతెలంగాణ-గాంధారి

అవగాహన కలిగి ఉంటే అగ్నిప్రమాదాలను నివారించవచ్చని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. అగ్ని మాపక వారోత్సవాలు పురస్కరించుకొని గాంధారి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో శనివారం అగ్ని మాపక సిబ్బంది కర పత్రాలు పంపిణీచేశారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సంతోష్, టివి రాజు, కిషన్, రమేష్, నరేందర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతూ అవగాహన

మోడల్ స్కూల్ ప్రవేశాలకు నేడు పరీక్ష

నవతెలంగాణ-సదాశవనగర్

మోడల్ స్కూల్‌లో అడ్మిషన్ కోసం నిర్వహించనున్న టెస్ట్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ భానుమతి తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష మోడల్ స్కూల్ లోని ఏ,బీ, సీ సెంటర్లలో మొత్తం 556 మంది విద్యార్థులు పరీక్షలు రాసేవిధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 7 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ పరీక్షకు హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు రెండు పెన్సిల్, పెన్ను, పరీక్ష ప్యాడ్‌తో హాజరుకావాలని సూచించారు.

ప్రయివేటు ఖాళీ అవుతుండటంతో
ప్రభుత్వ ఆసుపత్రిపై కుట్ర

- ప్రజా విశ్వాసం చెరిపేందుకు యత్నం
- జీజీహెచ్‌లోనే మెరుగైన వైద్యం, సకల సౌకర్యాలు
- రోగి కాళ్లుపట్టుకుని లాగుతున్న వీడియోపై సూపరింటెండెంట్ ప్రతిమారాజ్
- పేషెంట్ కేర్ సిబ్బంది అందుబాటులో ఉన్నట్టు వెల్లడి

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



వైరల్ అయిన ఫుటేజీ..



వీల్‌చైర్‌లో తరలించిన సీసీ ఫుటేజీ చూపి మాట్లాడుతున్న సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(జీజీహెచ్)లో మెరుగైన వైద్యం కల్పిస్తుండటంతో ప్రయివేటు ఆసుపత్రులు ఖాళీ అవుతున్నాయని, ఇది ఓర్వలేక జీజీహెచ్‌పై కుట్రలకు తెరలేపారని ఆసుపత్రి సూపరిండెంట్ ప్రతిమారాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే రోగి కాళ్ల పట్టుకుని లాగుతున్న పది సెకన్ల వీడియోను పోస్టుచేసి ఆసుపత్రిపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతిసే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. పేషెంట్ కేర్ సిబ్బంది చక్రాల కూర్చీ తీసుకొచ్చేంత లోగా, లిఫ్ట్ వచ్చిందని వారి తల్లిదండ్రులు ఆ రోగిని లాగుతూ తీసుకెళ్లారని వివరించారు. రెండో అంతస్తులో పేషెంట్ కేర్ సిబ్బంది వీల్‌చైర్‌లో కూర్చోబెట్టి వైద్యున్ని సంప్రదింపచేసి తిరిగి గ్రౌండ్‌ఫ్లోరుకు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ మేరకు సీసీ కెమెరాల వీడియోను కూడా ఆమె పోస్టు చేశారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఒక వ్యక్తిని లాగుతూ తీసుకెళ్లిన 11 సెకండ్ల వీడియో శనివారం సోషల్ మీడియాలో పెద్దఎత్తున ప్రచారమైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్వయంగా ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు కూడా స్పందించారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇక ఈ ఘటనపై శనివారం మధ్యాహ్నం ఆసుపత్రి సూపరిండెంట్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'వీడియోలో ఉన్న సదరు వ్యక్తిని అతని తల్లిదండ్రులు 31.03.2023 రాత్రి 10.00 గంటలకు అస్వస్థతగా ఉన్నాడని అత్యవసర విభాగానికి తీసుకొచ్చారు. అక్కడ ఉన్న వైద్యులు అతన్ని పరీక్షించి చికిత్స అందించి ఇంకా అతనిలో ఇతర సమస్యలు ఉన్నాయని గుర్తించి ఉదయం జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన ప్రత్యేక వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆ తర్వాత పేషెంట్ కేర్ సిబ్బంది అతడిని వీల్‌చైర్‌లో కూర్చోబెట్టి రోగులు వేచి ఉండే హాలులో బెంచ్ ఫైన కూర్చోబెట్టి వెళ్లారు. ఉదయం సుమారు.8.30 నిమిషాలకు ఓపీ చిట్టీ తీసుకుని 2వ అంతస్తుకు వెళ్లాల్సి ఉంది.

పేషెంట్ కేర్ సిబ్బంది చక్రాల కుర్చీ తీసుకొచ్చేంత లోపల, లిఫ్ట్ వచ్చిందని వారి తల్లిదండ్రులు ఆ రోగిని లాగుతూ తీసుకెళ్లారు. ఆ తర్వాత 2వ అంతస్తు చేరుకున్న అతడిని పేషంట్ కేర్ సిబ్బంది వీల్‌చైర్‌లో కూర్చోబెట్టి వైద్యుని వద్ద సంప్రదింపజేసి తిరిగి గ్రౌండ్ ఫ్లోర్‌కు అదే చక్రాల కుర్చీలో తీసుకువచ్చి దించారు. ఇదంతా తెలియక ఎవరో ఒక వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. సమగ్రమైన అవగాహన లేకుండా, పూర్తి సమాచారం తెలవకుండా ఇలాంటి వీడియోలు తీసి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోగొట్టేలా దుష్ప్రచారాలు చేయడం చాలా బాధాకరం' అని అన్నారు. ఆ రోజు రోగిని లాగు తున్న సమయంలోనూ సిబ్బంది వెళ్లి అడిగారని, వీడియో తీస్తున్న వ్యక్తిని సైతం ఎందుకు తీస్తున్నావని సిబ్బంది ప్రశ్నించగా.. అక్కడి నుంచి జారుకున్నాడని తెలిపారు. జీజీహెచ్‌లో సరిపడా వీల్‌చైర్లు, స్ట్రెచర్లు ఉన్నాయని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో 57 స్ట్రెచర్లు, 51 వీల్‌చైర్లు, స్టోర్‌లో మరో 41 వీల్‌చైర్లు ఉన్నాయని తెలిపారు. పైగా ఆసుపత్రిలో సుమారు 200 సీసీ కెమెరాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేం దుకు 24 గంటలు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే జీజీహెచ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, ఈ సమయంలో ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు.



కలెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శులు

సమ్మె బాటలో జీపీ జూనియర్ కార్యదర్శులు

- నాలుగేండ్ల ప్రొహిబిషన్ తర్వాత రెగ్యులర్ చేస్తామని కేసీఆర్ హామీ
- రెగ్యులర్ చేయాలని అధికారులకు వినతి
- లేకుంటే 28 నుంచి సమ్మెలోకి వెళ్తామని సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-లింగంపేట్/ఎల్లారెడ్డి

నాలుగేండ్లుగా ప్రొహిబిషన్‌లో పని చేస్తున్న తమను రెగ్యూలర్ చేయాలని, లేకుంటే సమ్మెకు వెళ్తామని పంచాయతీల జూనియర్ కార్యదర్శులు స్పష్టంచేశారు. జేపీఎస్ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డిలో కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌కు, లింగంపేట్‌లో ఎంపీడీవో మల్లిఖార్జున్‌రెడ్డికి, ఎల్లారెడ్డిలో ఎంపీవో ప్రకాశ్‌కుకు శనివారం సమ్మె నోటీసులు అందజేశారు. నాలుగు సంవత్సరాలు ప్రొహిబి షన్ ముగిసిన వెంటనే రెగ్యూలర్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈనెల 11వ తేదీతో నాలుగేండ్లు పూర్తయినట్టు తెలిపారు. అయినా ఇప్పటివరకు ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విషయంలో ఎలాంటి ప్రకటనా జారీ చేయలేద న్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమల్లో కీలకపాత్రగా వ్యవహరిస్తున్న తమను వెంటనే రెగ్యూలర్ చేయాలని కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామపంచాయతీ పరిధిలో ఉండి పనిచేసి గ్రామ పంచాయతీలకు రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో అవార్డులు రావడంలో కీలకపాత్ర పోషించినట్టు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని స్పష్టంచేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో అశ్వక్, రాజేష్, అశోక్, ప్రశాంత్, షఫీ, సురేష్, రవి, రాజు, యూసుఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిలో కార్యదర్శులు తోటరాజు, సుజాత, సిద్ధు, హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కొలతల ప్రకారం పని చేస్తేనే కూలి



కూలీలతో మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

కొలతల ప్రకారం పని చేస్తే సరిపడ కూలీ డబ్బులు వస్తాయని సావర్ గావ్ సర్పంచ్ కిషన్ అన్నారు. శనివారం గ్రామ శివారులో జరుగుతున్న జాతీయ ఉపాధి హమీ పనులను సర్పంచ్ కిషన్ జేపిఎస్ రమేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. పనులను వద్ద నిర్వహిస్తున్న రికార్డులను చూసి కూలీల హాజరును పరిశీలించారు. కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు 270 కూలీ వస్తుందని తప్పక పని చేయాలని, వచ్చిపోతే డబ్బులు రావని తెలిపారు. అనంతరం గ్రామంలోని పేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం బహుమతులను తోఫాలు సర్పంచ్ కిషన్ పాలక వర్గంతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మీతోపాటు నేనూ పోరాడుతా

- తనను కలిసిన బ్రౌన్ హైవే విస్తరణ బాధితులతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బ్రౌన్ హైవే నిర్మాణంలో ఇండ్లు, భవనాలు, వ్యాపారాలు, ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు కోల్పోతున్న బాధితులకు అండగా నిలిచి, తాను వారి వెంట ఉంటానని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి వచ్చిన మంత్రిని బ్రౌన్ హైవే విస్తరణ బాధితులు కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బ్రౌన్ హైవే మూలంగా తాము తీవ్రంగా నష్టపోతున్నామని, తమ బతుకులు చిత్రమవుతున్నాయని మంత్రి వద్ద బాధితులు మొరపెట్టుకు న్నారు. గ్రామంలో నుండి రోడ్డు విస్తరణ జరగకుండా చూడాలని బాధితులు కోరారు. బ్రౌన్ హైవే కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశమ ని పేర్కొన్న మంత్రి ప్రశాంత్ రెడ్డి, కానీ పెద్ద ఎత్తున ప్రజల ఆస్తులకు నష్టం జరుగుతున్నందున ప్రజల తరపున నిలబడి విస్తరణ జరగకుం డా పోరాడుతామన్నారు. బ్రౌన్ హైవే విస్తరణ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఉన్నందున జిల్లా ఎంపీని కలిసి విన్నవించాలని ఈ సందర్భం గా బాధితులకు మంత్రి సూచించారు. గ్రామం గుండా బ్రౌన్ హైవే విస్తరణ వద్దని, బైపాస్ నిర్మించాలని కోరిన ఇందుకు రైతుల నుండి కూడా వ్యతిరేకత వస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును ఇలాగే కొనసాగిస్తే సరిపోతుందని ఈ సందర్భంగా మంత్రి బాధితుల తో వ్యాఖ్యానిం చారు. బాధితుల పక్షాన మాత్రం నిలబడి తాను కూడా పోరాడుతానని తెలిపారు.



మంత్రి వేములకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం

- స్ట్రెచ్చర్ లేక పేషెంట్ కాళ్లు పట్టుకొని లాకెళ్లిన తల్లిదండ్రులు
- ప్రభుత్వ ఆస్పత్రిపై దుష్ప్రచారం : సూపరింటెండెంట్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. స్ట్రెచర్ లేకపోవడంతో పేషెంట్ కాళ్లను పట్టుకొని లాక్కుంటూ వెళ్లిన వీడియో ఫుటేజీ శనివారం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గత నెల 31వ తేదీన చోటుచేసుకోగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఓ పేషెంట్ అపస్మారక స్థితిలో రాగా స్ట్రెచర్ అందుబాటులో లేకపోవడంతో పేషెంట్‌ని కుటుంబ సభ్యులు నేలపైనే పడుకోబెట్టి, రెండు కాళ్లు పట్టి లాక్కెళ్లడం వీడియోలో ఉండటంతో కలకలం రేపింది.

వివరాలు మెయిన్‌లో..

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు



తనిఖీ చేపడుతున్న ఎక్సైజ్ పోలీసులు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని కందర్‌పల్లి చౌరస్తా, రాజుల చౌరస్తాలో ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ అభిషేక్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి మహారాష్ట్ర వైపు నుండి వస్తున్న ఆటోలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు, బొలెరో వాహనాలు తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర నుండి దేశిదారు, గాంజా, మత్తు పదార్థాలు రవాణా అరికట్టేందుకు రెండు బృందాలుగా ఏర్పడి వాహనాలు వాహనాలు ప్రయాణించే వ్యక్తులను ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతనే అనుమతి ఇస్తున్నామని అధికారులు తెలిపారు. గతంలో కంటే దేశిదారు రవాణా అరికట్టడం జరిగిందని అమ్మే వారిపై రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపినట్టు తెలిపారు. వారి వెంట హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, కానిస్టేబుల్‌లు ప్రేమలత, నవీన్‌రెడ్డి, శ్రీధర్, స్వరూప, అనిత ఉన్నారు.

ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-జుక్కల్

పండరిపురంలోని రుక్మయి ఆలంయలో మండలంలోని లొంగన్ గ్రామానికి చెందిన వారు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్కడ కొనసాగుతున్న సప్తలో పాల్గొని అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలాజీ మహారాత్ కత్తల్ వాడికర్, బీఆర్ఎస్ సీనీయర్ నాయకుడు సదుపటేల్, పలు గ్రామాల సర్పంచులు నాగల్‌గావ్ కపిల్, పెద్దగుల్లా రుక్మినిబాయి, నాయకులు చిన్న ఎడ్గి శివాజీపటేల్, పెద్దగుల్లా విఠల్ పటేల్, లొంగన్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దళితులకు ప్రధాన శత్రువు

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-కంఠేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

కేసీఆర్ దళితులను మోసం చేశాడని కెసిఆరే దళితులకు ప్రధాన శత్రువు అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ను స్థాపించి దేశ రాజకీయాల్లోకి వెళ్తున్న అని చెబుతున్న కేసీఆర్ వారం రోజుల్లో తన ముఖ్య మంత్రికి పదవికి రిజైన్ చేసి దళితున్ని సీఎం చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రా ల్లో దళితున్ని సీఎం చేయాలనే నినాదంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 20 శాతం జనాభా కలిగిన దళిత సమాజం కెసిఆర్ వేసిన వలలో చిక్క వద్దన్నారు. దేశ రాజకీయాల్లో ఉన్న నేతలలో దళిత సమాజానికి అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి కేసీఆర్ అని విమర్శించారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా కేసీఆర్ జన్మ ధన్యమైతే దళితులను ముఖ్యమంత్రి చేస్తా అని చెప్పి మోసం చేసిన కేసీఆర్‌ను ఏమనాలని ప్రశ్నించారు. ఐదు శాతం లేని వెలిమారెడ్డిలు మంత్రివర్గంలో పదిమంది మంత్రులుండగా 20 శాతం జనాభా గలిగిన దళిత వర్గానికి చెందిన ఒకే ఒక్క మంత్రి ఉండడం దళితులను మోసం చేయడం కాద అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం బతుకుతుంది అంటే ఆర్థిక అసమానతలు తొలగిపోయాయంటే అది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్క రణకు ఏ ఒక్క దళిత మేధావిని స్టేజిపైకి ఆహ్వానిం చలేదని అన్నారు. కార్యక్రమంలో మనికొల్ల గంగాధర్ జాతీయ నాయకులు, గంధమాల నాగ భూషణం ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్, మైలారం బాలు జిల్లా అధ్యక్షుడు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు ప్రథమ చికిత్సపై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-సదాశవనగర్

ఎవరైనా గుండెపోటుకు గురైనప్పుడు తక్షణమే చేపట్టాల్సిన ప్రథమ చికిత్స(సీపీఆర్)పై మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం వైద్యులు అస్మా అఫ్తిన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా గుండెపోటు గురైనప్పుడు ఆస్పత్రికి తరలించే ముందు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి పరిసరాలను మొదట పరిశీలన చేయలని సూచించారు. ముందుగా 108కు 100కు డయాల్ చేసి ప్రథమ శిక్ష ప్రారంభించాలని అన్నారు. 5 సార్లు 2 నిమిషాల పాటు గుండెభాగం ఉండే చాతిపై రెండు చేతులతో పంపింగ్ చేయాలని అన్నారు. ఇలా ఐదు సార్లు చేయలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తో పాటు అంగన్‌వాడీ, పంచాయతీ, కార్యదర్శులు ప్రభుత్వ ఉపాధ్యాయులు పోలీసులకు శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గైని అనుసూయ, సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, తహశీల్దార్ దన్వల్, ఎంఈఓ యోసఫ్, ఎస్సై బంటు రాజేష్, ఎంపిఓ సురేందర్ రెడ్డి, సియచ్ఓ నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

యాసంగి బియ్యం గోదాముకు తరలించాలి

- 30లోపు పూర్తి చేయాలని రైస్‌మిల్లర్స్‌కు కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

ఈనెల 30లోగా 2021-2022 యాసంగి బియ్యం ను రైస్ మిల్లుల యజమానులు గోదాములకు తరలించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం గోదాంల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మిల్లులలో నిల్వ ఉన్న ధాన్యంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కాంట్రాక్టర్లు గోదాములలో ఖాళీ స్థలాలను గుర్తించి , బియ్యంను నిలువ చేసుకోవాలని తెలిపారు. వచ్చిన లారీల నుంచి బియ్యాన్ని ఎప్పటికప్పుడు దించుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పని చేయాలని పేర్కొ న్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, డిఎస్ఓ పద్మ, అధికారులు రివిజన్ అహ్మద్, ప్రసన్న కుమార్, మహేష్ కుమార్, చంద్రశేఖర్, కాంట్రాక్టర్లు భాస్కర్ రెడ్డి, నవీన్, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల లింగం, ప్రతినిధులు పాల్గొన్నారు.



రైస్‌మిల్లర్స్ యజమానులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కొనుగోలు కేంద్రాలలో తరుగుతీయొద్దు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న ప్రభాకర్

రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తరుగు తీయొద్దని ఏఐపీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నిజాంబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ రంగం దినదినం గండం గా మారిందని అన్నారు.. అనేక దశాబ్దల కాలంగా పోదు భూముల సమస్య పరిష్కరిస్తానని పాలకులు చెబుతూనే సమస్యను జటిలం చేస్తున్నారని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సందర్భంగా సమస్యను వెంటనే పరిష్కరించి అందరికీ పట్టాలిస్తానని అన్నారు.. కానీ 9 సంవత్సరాలు గడుస్తున్న ఒక్క ఎకరానికి పట్టా ఇవ్వలేదని వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లిల్లీపుట్ పాఠశాలలో ఆర్ట్‌డే

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులు తమ సృజనాత్మకతను ఆర్ట్ ద్వారా వ్యక్తపరుస్తారని, ఆర్ట్ అనేది ఒక మంచి హాబీ అని ఆర్ట్ డే సందర్భంగా శనివారం లిల్లీపుట్ పాఠశాలలో విద్యార్థులు తమ ఆలోచనానుగుణంగా ఆర్ట్‌లు వేయించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరిచారని, ఆర్ట్ వేయడం వల్ల మానసికోలాసం ఉంటుందని విద్యార్థులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆర్ట్‌లను తిలకించి విద్యార్థులను అభినందించారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ ఆర్ జి దాస్ పేర్కొన్నారు. ఆర్ట్ ద్వారా విద్యార్థులు తమ భావాలను వ్యక్తపరుస్తారని, ఇది ఒక మంచి హాబీ అని పేర్కొన్నారు. కొందరు స్వతహాగా వేస్తారని, మరికొందరు నేర్చుకుంటారని తెలిపారు. ఆర్ట్ వేయడం కూడా చదువులో భాగమేనని తెలిపారు.

ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ 27వ వార్షికోత్సవం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలను శనివారం అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామునుండి ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బోధన్ ఆర్ డి ఓ రాజేశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవ ట్రస్ట్ అధ్యక్షులు శివన్నారాయణ, కార్యదర్శి చక్రవర్తి, కోశాధికారి కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, సురాబత్తుని శ్రీనివాసరావు, నాగభూషణం, విఠల్, గోవింద్ రెడ్డి, సత్యం, శంఖు, చిన్న బ్రహ్మయ్య, స్వామి గౌడ్, రాజా గౌడ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ సమ్మాన్ సేవింగ్స్ చేసుకోవాలి

పోస్టల్ అదనపు అధికారిని సురేఖ



అవగాహన కల్పిస్తున్న పోస్టల్ అధికారి సురేఖ

నవతెలంగాణ-ఆర్మూర్

మహిళ సమ్మాన్ సేవింగ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని హెడ్ పోస్టాఫీస్, సబ్ పోస్టాఫీస్, గ్రామాల్లో బ్రాంచ్ పోస్టాఫీసులలో ఎక్కడైనా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ - 2023 గురించి సంప్రదించి ఈ ఖాతాను ప్రారంభించవచ్చని నిజామాబాద్, ఆర్మూర్ పోస్టల్ అదనపు అధికారి యాపరు సురేఖ తెలిపారు. శనివారం స్థానిక పోస్టాఫీసులో ఖాతాదారులతో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. భారత ప్రభుత్వం తపాలా శాఖ మహిళలు, ఆడపిల్లలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకం మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ -2023 అని తెలిపారు. ఇందులో 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లల పేరున సంరక్షకులు ఈ ఖాతాను ప్రారంభించవచ్చన్నారు. ఈ ఖాతాను కనిష్ఠంగా వెయ్యిరూపాయలతో గరిష్ఠంగా 2 లక్షల వరకు జమ చేయవచ్చని తెలిఆపరు. గరిష్ఠ విలువ దాటకుండా ప్రతీ 3 నెలల వ్యవధిలో ఎన్ని ఖాతాలైన ప్రారంభించవచ్చన్నారు. 7.5 వడ్డీ ప్రతీ సంవత్సరం లభిస్తుందన్నారు. ఖాతా కాల వ్యవధి రెండు సంవత్సరాలు. జమ అయిన మొత్తంలో ఒక సంవత్సరం తర్వాత 40శాతం వరకు పాక్షికంగా ఉపసంహరణ చేసుకొనే సౌకర్యం ఉంటుందన్నారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఆరు నెలల తర్వాత 5.5శాతం వడ్డీతో ఖాతాను ఎప్పుడైనా క్లోజ్ చేసుకోవచ్చన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, మూడు ఫోటోలతో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లలో ఎక్కడైనా ఈ ఖాతాను ప్రారంభించవచ్చన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పరికరాలను, సిబ్బందిని పెంచాలి : సీపీఐ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాలను, సిబ్బందిని పెంచాలి ప్రభుత్వానికి సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈ మధ్యన పేషంటును వైద్యం కోసం తెచ్చి వారి తల్లిదండ్రులు స్ట్రెచర్ (తోపుడు బండ్లు) లేకపోవడంతో పేషంట్ కాళ్లను పట్టుకొని లాగుతూ తీసుకెళ్లడం బాధాకరం అని తెలిపారు. ఆస్పత్రికి నిజామాబాద్ ఉమ్మడి జిల్లా, ఆదిలాబాద్, కరీంనగర్, మహారాష్ట్ర ప్రాంతాల నుండి రోజు రోజుకు పెరుగుతున్న పేషెంట్లకు తగ్గట్టుగా ఓపి సేవలు, ఇన్ పేషంట్స్ ఆసుపత్రి దృష్టిలో ఉంచుకొని వెయ్యి పడకలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని వెయ్యి పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని, సరిపోను పరికరాలను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో గత మూడు నెలలుగా పని చేయని స్కానింగ్ మిషన్‌కి రిపేర్ చేయించి అందుబాటులోకి తేవాలని, ఆసుపత్రిలో ఉన్న లిఫ్టు కూడా అందుబాటులోకి తెచ్చి పేషంట్ల ఇబ్బందులు తొలగించాలని కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కోరారు.

వీహెచ్‌పీఎస్ నాయకురాలి తండ్రిని పరామర్శించిన మందకృష్ణ



పరామర్శిస్తున్న మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ- బోధన్

వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకురాలు సుజాత సూర్యవంశీ తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శనివారం బెల్లాల్ గ్రామంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సుజాత సూర్యవంశీ తండ్రి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుజాత సూర్యవంశీతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28న బోధన్ పట్టణంలో మహనీయుల జయంతి మహాసభను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కుల, మతాలకతీతంగా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం బెల్లాల్‌లో అంబేద్కర్ విగ్రహానికి , బోధన్ శక్కర్ నగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు భూమయ్య, భరత్ కుమార్, అడ్డూరి శ్రీనివాస్ స్థానిక నాయకులు ఉన్నారు.

తొర్తి మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



పరామర్శిస్తున్న మంత్రి వేముల

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తొర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, శెట్‌పల్లి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల రాజారెడ్డి సతీమణి ఆకుల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం ఆ కుటుంబాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంత్రి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, తొర్తి సర్పంచ్ కుండ నవీన్, ఉపసర్పంచ్ తాహెర్, నాయకులు వేశాల నర్సారెడ్డి, జక్కు గంగాధర్, అజ్మత్ అలీ, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ జాతా విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కంజర భూమయ్య

నవతెలంగాణ-బోధన్

బీజేపీ హటావో-దేశ్ కో బచావో అంటు సీపిఐ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గంలో చేపట్టే జాతా కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్, జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ప్రారంభమైన జాత నెల రోజులు వివిధ రూపాల్లో యాత్రలు, నిర్వహించడం. జరుగుతుందని తెలిపారు. మోడీనియంతృత్వ పాలన, కుల, మతాల పేరుతో విభజించి పాలించడం, దేశ సంపదను దోచి, ఆదాని అంబానీ, లకు అప్ప చెప్పుతున్న సందర్భంగా బిజెపిని గద్దెదించాలని దానికోసం దేశంలోని లౌకిక పార్టీలను ఐక్యం చేయడానికి సిపిఐ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని రైతు రుణమాఫీ వెంటనే చేయా లని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని, ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ బాబు, మండల కార్యదర్శి, జయమ్మ సభ్యులు, గోదావరి, అంజాద్ గంగమణి, బాలకృష్ణ, సుమన్, పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



రెంజల్ : చెక్కులు అందజేస్తున్న ఆయేషా ఫాతిమా

నవతెలంగాణ-బోధన్/రెంజల్

బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా, ఎంపీపీ బుద్దె సావిత్రి కలిసి లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధన్, నవిపెట్, రెంజల్, బోధన్ టౌన్‌లకు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టు తెలిపారు. కళ్యాణలక్ష్మికి సంబంధించి 159 చెక్కులు, షాదీముబారక్ ్ు సంబంధించి 74 చెక్కులు మొత్తం 233 చెక్కులను లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు. రూ. 2,33,25,928 రూపాయలను లబ్దిదారులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో నవీపేట్ ఎంపీపీ శ్రీనివాస్, బోధన్ పట్టణ నాయకులు రవీందర్ యాదవ్, గుమ్ముల అశోక్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మెన్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. మండలానికి 31 మందికి కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు రాగా సర్పంచులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో వాటిని అందజేశారు. మండలానికి 31 లక్షల మూడువేల, 593 రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రెంజల్ సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, బోర్గం ఉప సర్పంచ్ ఫిరోజుద్దీన్, నాయకులు సాయ గౌడ్, పోశెట్టి, సాయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యంచలో గుండె వైద్య శిబిరం



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. యంచ సర్పంచ్ కొట్టాల లహరిప్రవీణ్ కుమార్, స్థానిక వైద్యులు బాలరాజ్ కోరిక మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరంలో 170మంది చికిత్స పొందారు. వైద్యులు ప్రతి ఒక్కరికి బీపీ, సుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. గుండె సంబంధిత సమస్యల నివారణకు వైద్యులు మోహన్, కోటేశ్వరరావు అవగాహన కల్పించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మెడి కవర్ వైద్య సిబ్బందికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్షపతి, సత్యనారాయణ, గ్రామ పెద్దలు చందర్ లక్ష్మణ్, శ్రీనివాస్, బాలరాజ్, వీఆర్ఏ పండరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రంజాన్ దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీచేసిన అధికారులు, నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని అన్ని గ్రామాల ముస్లింలకు సుమారు 100 మందికి రంజాన్ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం అందజేసిన దుస్తులను తహసీల్దార్ జనార్దన్, మండల నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో సర్వమతాలు సమానంగా ఉండాలని సీఎం కేసీఆర్ ఆశిస్తున్నారని, దానిలో భాగంగానే రంజాన్ పండగ కోసం ముస్లింలకు దుస్తులు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసి గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్, తొర్తి ఉపసర్పంచ్ తాహెర్, మండల బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు జైనోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు గుల్లే గంగాధర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

నీరడి రవికుమార్‌కు దళితరత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న రవికుమార్

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణానికి చెందిన ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ డివిజన్ కమిటీ, మాల మహానాడు డివిజన్ ఉపాధ్యక్షుడు నీరడి రవికుమార్‌కు శు క్రవారం రాత్రి రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ఇచ్చి సత్కరించింది. దశాబ్దన్నర కాలం నుండి ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. 2017లో బీజేపీ ప్రభుత్వం అట్రాసిటీ కేసును చట్టం నుండి తొలగిస్తామని అనడంతో జిల్లాలోని దళిత, గిరిజనులను జాగృతం చేశారు. 2018 మే 10న చలో వరంగల్ సభను విజయవంతం చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేశారు. డివిజన్ నుండి సుమారు 1200 మందిని తరలించడంలో కీలక పాత్ర పోషించారు. 2018లో యువ దళిత రత్న అవార్డును అందుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసింది. అవార్డును జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ జంగ శ్రీనివాస్, మేడి పాపయ్య, జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ అందజేశారు. అవార్డు ఎంపికకు కృషి చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోండి : సీడీపీవో



మాట్లాడుతున్న సీడీపీవో భార్గవి

నవతెలంగాణ-ఆర్మూర్

అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో భార్గవి అన్నారు. పట్టణంలోని మామిడిపల్లి-5 అంగన్వాడీకేంద్రంలో శనివారం ఈసీసీఈడే అంగన్వాడీ వార్షికోత్సవం నిర్వహించారు. పిల్లల అభివృద్ధి సూచికల గురించి, ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి తెలియజేశారు. పిల్లలతో ప్రీ స్కూల్ కార్యక్రమాలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటపాటలతో విద్యతోపాటు మంచి పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ జ్యోతి అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బోర్డు నిర్మాణంపై అర్ధరాత్రి ఘర్షణ



పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసనలో పాల్గొన్న మాలకులస్తులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ వద్ద మాదిగ కులస్తులు మహారాజుల కాలనీ అనే బోర్డు ఏర్పాటు చేయడంతో మాలకులస్తులు దానిని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో ఘర్షణ ఏర్పడింది. అర్ధరాత్రి రెండు వరకు ఘర్షణలో పలువురికి గాయాలు కాగా పోలీసులు జోక్యం చేసుకున్నారు. బోర్డును తొలగించే వరకు తాము ఆందోళన విరమించమంటూ పోలీసులకు వినతిపత్రాన్ని అందజేశారు. మాలకులస్తులు శనివారం గ్రామపంచాయతీలో నిరసన కార్యక్రమాన్ని చేపడుతూ వంటావార్పు నిర్వహించారు. పంచాయతీ అనుమతి లేకుండా ఇరువురికి సంబంధించిన రహదారిపై మహారాజుల కాలనీ ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. తమ నివాస గృహాలవద్ద బోర్డు ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు.



కాలనీవద్ద ఏర్పాటుచేసిన బోర్డు

బీఆర్ఎస్వి నాయకునికి మంత్రి పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు చింత శ్రీకుమారును శనివారం రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల శ్రీ కుమార్ తండ్రి చింత పురుషోత్తం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి శనివారం కమ్మర్ పల్లికి వచ్చి శ్రీ కుమార్‌తో మాట్లాడి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చింత పురుషోత్తం మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ నాగంపేట్ శేఖర్ రెడ్డి, ఎంపీపీ అధ్యక్షురాలు గౌతమి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, కమ్మర్‌పల్లి సర్పంచ్ గడ్డం స్వామి, ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోడ దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, నాయకులు నారాయణదాస్, మల్యాల సుభాష్ గౌడ్, రేంజర్ల మహేందర్, కొత్తపల్లి రఘు, కమ్మర్ పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు చింత గణేష్, తదితరులు పాల్గొన్నారు.

17న ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-ఆర్మూర్

దివ్యాంగులకు ఆర్థిక పునరావాస పథకం కింద మున్సిపాలిటీ స్థాయి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్టు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులైన మహిళలు ఇంటర్వ్యూకు హాజరు కావాలని పేర్కొన్నారు. తమ ఒరిజినల్ పత్రాలతో మూడు జతల కాపీలు తీసుకొని హాజరుకావాలని ఆయన తెలిపారు.

జాతీయ మహాసభలకు వెళ్లిన ఐఎఫ్‌టీయూ నాయకులు



తిరుపతి మహాసభలకు వెళ్తున్న సందర్భంగా మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఐఎఫ్‌టీయూ 7వ జాతీయ మహాసభలకు ఐఎఫ్‌టీయూ నాయకులు శనివారం తిరుపతికి నిజామాబాద్‌నుండి తరలివెళ్లారు. తిరుపతిలో ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో మహాసభలు ఉన్నాయని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూమన్న దాసు తెలిపారు. కార్మిక వర్గం ఫాసిస్టు పరిపాలన ప్రమాదంలో చిక్కుకొని ఉందని అన్నారు. భారత సంపద కేవలం ఐదు శాతం సంపన్నుల దగ్గర 60శాతం కేంద్రీకృతమైందని, 50 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో మూడు శాతం మాత్రమే ఉన్నట్లు ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిందని వారు గుర్తు చేశారు. దేశాభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకుంటు ప్రజలను మభ్యపెడుతున్నారని, వారన్నారు. ప్రపంచంలోనే 191 దేశాల జాబితాలో మన భారత్ మానవ అభివృద్ధిలో 132 ఆకలిలో 107 పర్యావరణంలో 108 పత్రిక స్వేచ్ఛలో 150 స్థానములో దిగజారిందని యుఎన్ డిపి ప్రకటిస్తుందని తెలిపారు. అబద్దాలతో రాజ్యమేలాలని చూస్తున్న మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తే నిర్బంధిస్తుందని, కవులు, కళాకారు, మేధావులను హత్యలు చేస్తుందని వారన్నారు. శ్రామిక జనులను సంఘటితం చేసి పోరాటాలను తీవ్రం చేయడానికి మహాసభల్లో కార్యాచరణ ఉటుందని తెలిపారు. . నిజామాబాద్ రైల్వేవద్ద నిర్వహించిన సమావేశంలో నిజామాబాద్ జిల్లా నాయకులు సూర్య శివాజీ, శివకుమార్, నీలం సాయిబాబా, జెల్లా మురళి, ఖాజామొయినుద్దీన్, ఎల్‌బి రవి, అబ్దుల్, జేపీ గంగాధర్, వి పద్మ సుప్రియ, చిట్టక్క, అల్తాఫ్, సుంకరి శ్రీనివాస్, డిపోశక్తి ,మోహన్ ,ఎల్లప్ప, సొప్పరి గంగాధర్, ధనలక్ష్మి, దేశెట్టి రాధ, మన్నెమ్మ పాల్గొన్నారు.

ఏర్గట్లలో ఇఫ్తార్ విందు



విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని మజీద్ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ ఆధ్వర్యంలో ముస్లింలకు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...18 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం జీవన్, ముస్కు మోహన్, బద్దం దామోదర్, ముస్లిం సహోదరులు అన్వర్, గఫూర్, ఖాసీం, ఇమ్రాన్, యుసుఫ్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

మజీద్‌ల అభివృద్ధికి నిధుల మంజూరు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని మజీద్‌ల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశానుసారంగా జిల్లా పరిషత్ నిధులు ఐదు లక్షల రూపాయలు మంజూరైనట్టు నాయకులు తెలిపారు. సదాశివనగర్‌కు రూ.1.50 లక్షలు, ఉత్తనూర్ గ్రామానికి 1.50 లక్షలు, బొంపల్లి గ్రామానికి 50వేల రూపాయలు ధర్మారావుపేట్ గ్రామానికి ఒక లక్ష రూపాయలు కుప్రియల్ గ్రామానికి 50వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోహినుద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యుడు అల్తాఫ్, సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొలిపల్లి మహేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, పెసరి సాయిలు, జోగిని పెద్ద నర్సయ్య, కుమ్మరి రాజయ్య, ఉమర్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్యను పెంచాలి

నవతెలంగాణ-లింగంపేట్

ఉపాధి హామీలో పనిచేస్తున్నటువంటి కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని భవానిపేట గ్రామ సమీపంలో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్ కూలీల జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కూలికి 250 రూపాయలు వచ్చే విధంగా పనిచేయాలన్నారు. కూలీల సంఖ్యను పెంచే బాధ్యత క్షేత్ర సహాయకులదే అని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. ఆయన వెంట టిఏ రాజు, నరేష్, క్షేత్ర సహాయకులు పవన్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యాంగం

- టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై టీజేఎస్ అధినేత, ప్రొఫెసర్ కోదండరాం
- రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరైన మాజీమంత్రి షబ్బీర్ ఆలీ, పలువురు వక్తలు


అభివాదం చేస్తున్న కోదండరాం, షబ్బీర్‌అలీ, నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ పై టీజేఎస్ ప్రధాన కార్యదర్శి రమేష్ అధ్యక్షతన అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం, మాజీమంత్రి షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదు, ఇక్కడ కెసిఆర్ రాజ్యాంగం నడుస్తుందని తెలిపారు. 30 లక్షల నిరుద్యోగుల పక్షాన అందరం కలిసి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నామని ఈనెల 18వ తేదీన హైదరాబాదులోని గన్ పార్క్ వద్ద నిరసన దీక్ష చేపడుతున్నట్టు తెలిపారు.

మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణలో యువతను తాగుడుకు బానిస చేసి గ్రామాలలో విచ్చలవిడిగా వైన్ షాపులు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం కాదు అని, తెలంగాణ ఏర్పడితన తర్వాత దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా అన్న కేసీఆర్ ఇప్పుడు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రధానంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో 4 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచింది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై సెట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని, టీఎస్పీఎస్సీ కమిటీని రద్దు చేయాలని, 30 లక్షల మందికి ఒక్కొక్క విద్యార్థికి లక్ష రూపాయలు చెల్లించాలి డిమాండ్ చేశారు.

టెన్త్ పేపర్ లీకేజీలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు చేసిన 24 గంటల్లోనే బెయిల్‌పై బయటకు ఎలా వచ్చాడని షబ్బీర్ అలీ ప్రశ్నించాడు. అదే కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసనలు తెలుపుతూ ఏడు రోజులు జైలు జీవితం అనుభవించిన తర్వాత బెయిల్ వచ్చిందని, ఇదంతా టిఆర్ఎస్, బిజెపి కుమ్మకు రాజకీయాలు చేస్తుందని తెలిపారు. దీక్షకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్, టీజేఎస్, బీఎస్పీ, ఆమ్ ఆద్మీ, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ బోనాల పండుగ


పెద్దఎత్తున బోనాలతో ఊరేగింపు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలోని పెద్దరాజు పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పున్న లక్ష్మణ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అబ్రబోయిన పెద్ద బాలయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని సత్యం, ఉప కార్యదర్శి నాగారపు రాజు, కోశాధికారి కామిండ్ల, నరసింహులు, ముఖ్య సలహాదారులు, కామిండ్ల కృష్ణ, డైరెక్టర్లు పున్న రాములు, గరిగే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం


విరాళం అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి అంగన్‌వాడీ టీచర్ రజిత 5116 రూపాయలను శనివారం ఆలయ చైర్మన్ సిద్దరాములుకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన రజితను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, సర్పంచ్ స్వామి, నాగరాజు, అంజగౌడ్, రాజయ్య, ఈఓ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలి


నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పేదోడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసే వరకు ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు స్పష్టంచేశారు. పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన రిలే దీక్షలు శనివారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బి హనుమాన్లు, నాయకులు కృష్ణ పటేల్, తుకారం, చాట్ల హనుమాన్లు, పెద్ద తడగూర్ వీరేశం, వెంకట్ కాలే, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు చేయూత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు గ్రామానికి చెందిన మోతే సంతోష్‌రెడ్డి నిత్యవసర సరుకులు అందజేసినట్టు స్థానికులు తెలిపారు. సంతోష్‌రెడ్డి హైదరాబాదులో వ్యాపారవేత్తగా, సంఘ సేవకునిగా స్థిరపడి గ్రామంలోని రెండు నిరుపేద కుటుంబాల పరిస్థితిని గమనించి నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు పంపించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు శ్రీనివాస్ గౌడ్, రహిప్, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కోఆర్డినేటర్ శ్రీపతి వేణు శర్మ


మాట్లాడుతున్న శ్రీపతి వేణుశర్మ

నవతెలంగాణ-గాంధారి

సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సాధారణ పిల్లలకు సాధారణ విద్యతో పాటు దివ్యాంగులకు ప్రత్యేక విద్యను జిల్లాలోని ప్రతీ మండలంలో ప్రత్యేక ఉపాధ్యాయులతో అందజేస్తున్నట్టు జిల్లా కోఆర్డినేటర్ శ్రీపతి వేణు శర్మ తెలిపారు. దీనితో పాటుగా డివ్యాంగులకు వారికి అవసరమైన ఉపకరణాలు అందజేస్తున్నట్టు తెలిపారు. నాగ్లూర్ తండాలోగల దివ్యంగులకు విద్యను అందించే విధానం పరిశీలించారు. ప్రతివారం నిర్వహించే హెల్త్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యంఈఓ సేవల, రిసోర్స్ టీచర్ పెంటయ్య, సాయన్న టీచర్ భవాని, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ త్వరలో డబుల్ ఇండ్లు

- మరోసారి ఆశీర్వదించాలి : ఎమ్మెల్యే హన్మంత్‌షిండే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-పిట్లం

పేదలందరికీ త్వరలో డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిసెలు , రేకులు కలిగిన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ప్రక్రియను త్వరలో అందజేస్తా మన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ బాన్సువాడ డివిజన్ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా జుక్కల్ నియోజకవర్గం డబుల్ బెడ్ రూమ్‌లలో వెనుకబడి ఉన్నందున తమకు 5 వేల డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయాలని కోరడంతో ఆయన సాను కూలంగా స్పందించి 5 వేలు మంజూరు చేసినట్టు తెకలిపారు. 46 సంవత్సరాల నుండి వేంపల్లి , కాకి వాగు , పిల్లవాగు మత్తడిలను రైతులు కోరుకుంటున్నారు. కానీ ముఖ్యమంత్రి ఆశీస్సులతో మండలంలోని భూములు సస్యశ్యామలం చేసేందుకు నాగమడుగు ఇరిగేషన్ మంజూరు చేసినట్టు తెలిపారు.

ఎంపీ బీబీ పాటిల్ నేతృత్వంలో సంగారెడ్డి నుండి నాందేడు వరకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణమైనందున రైతుల భూములకు రెక్కలొచ్చాయన్నారు. మద్దెల చెరువు నుండి తిమ్మానగర్ వరకు రెండు వరసల రోడ్డు నిర్మాణం పూర్తి చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరిన్ని సంక్షేమ ఫలాలు అందించేందుకు మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, విండో చైర్మన్లు శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య


వెంకటేశ్

నవతెలంగాణ-భిక్కనూర్

అప్పుల బాధతో వ్యక్తి పురుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సిద్ధరామేశ్వర నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన వెంకటేష్ (26) 4 సంవత్సరాల క్రితం వివాహం చేసుకొని కూలి పని చేస్తూ జీవిస్తున్నారు. 6 నెలల నుండి చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక, అప్పుల బాధ భరించలేక తీవ్ర మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం వెంకటేష్‌ను ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించినట్లు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు. మృతుడికి భార్య, ఒక కొడుకు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బైక్‌పై అదుపుతప్పి పడటంతో తీవ్ర గాయాలు

నవతెలంగాణ-సిరికొండ


మృతిచెందిన నందమయ్య

ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కరెంట్ స్థంబానికి ఢీకొని గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి.. పరిస్థితి విషమించి శనివారం మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని ఘడ్కోల్ గ్రామానికి చెందిన నందమయ్య (46) ఈ నెల 2వ తేదీన బైక్‌పై గ్రామానికి వస్తుండగా.. ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి ముళ్ల కంచెలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. తలపై, వీపు, కాళ్లకు తీవ్ర గాయాలు కాగా స్పృహ కోల్పోయాడు. చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతిచెందినట్టు ఎస్ఐ నర్సింలు తెలిపారు. మృతుని చిన్న కొడుకు వంశీ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. బైక్ నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, అనుకోని ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు మన ప్రాణాలకు హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని తెలిపారు.

వేళాపాల లేని కరెంట్ కోతలు



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి సబ్‌స్టేషన్ పరిధిలో వేళాపాల లేకుండా కరెంట్ కోతలు విధిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కనీస సమాచారం లేకుండా ఎడాపెడా కరెంట్ కట్ చేస్తున్నారని, అసలు కరెంట్ ఎప్పుడు ఉంటదో, ఎప్పుడు ఉండదో తెలియని దుస్థితి నెలకొందని తెలిపారు. పొద్దున పోయిన కరెంట్ సాయంత్రం వరకు రావడం లేదని, సుమారు 8 గంటల పాటు కోతలు విధిస్తున్నారు. వేసవి కాలం కావడంతో అసలే ఉక్కపోత భరించలేకపోతున్నామని, ప్రస్తుతం కరెంట్ కోతలతో మరింత ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. దీంతో పాటు వరి చివరి దశకు వచ్చిందని, నీరు పారిద్దామంటే కరెంట్ ఉండటం లేదని దీంతో చేతి కొచ్చిన పంట ఎండిపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. కరెంట్ కోతలు అటు చిరు వ్యాపారులు సైతం తమ వ్యాపారాలు సాగక ఇక్కట్లు పడుతున్నారు.

ఈ విషయమై ఏఈ ధర్మారెడ్డిని నవతెలంగాణ వివరణ కోరగా.. కరెంట్ స్తంభాల మరమ్మతులు, వైర్‌లు సరి చేస్తుండటంతో కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగు తున్నట్టు తెలిపారు. నేటితో పనులు పూర్తవుతాయని, సోమ వారం నుంచి నిరంతరాయంగా కరెంట్ సరఫరా కానున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చెట్టుకొమ్మ పడి యువకుడు మృతి



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

చెట్టును కోస్తుండగా ప్రమాదవశాత్తు దాని కొమ్మ మీద పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన వెంగలీ దినకుమార్ (19) పొలం పనులు చేస్తూ, ఖాళీ సమయాల్లో కలపను కొస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామ శివారులో చెట్లు కోస్తుండగా ప్రమాదవశాత్తు కొమ్మలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడిని స్థానికులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న కొద్ది క్షణాల్లోనే దినకుమార్ మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రభుత్వ వైద్యంపట్ల నమ్మకం కలిగించండి


జీజీహెచ్‌లోని సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట బైటాయింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

డాక్టర్లను, సిబ్బంది అందుబాటులో ఉంచి ప్రజలకు ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేలా చేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సుపిరిడెంట్ కార్యాలయం ముందు బైటాయించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ సుపిరిడెంట్ డాక్టర్ బాలరాజు కు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమస్యలు, వసతులు పైన, మొన్న జరిగిన సంఘటనపై వివరణ కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి గత నెల 31న జరిగిన సంఘటన చాలా లేటుగా వెలుగులోకి రావడం శోచనీయం అని అన్నారు. కనీస సౌకర్యాలు అందుబాటులో లేక, పేషంట్ బంధువులు రెండు కాళ్ల పట్టుకొని ఇడ్చికెళ్లిన ఘటన తెలంగాణ ప్రజానీకానికి కలిచివేసింది అని అన్నారు. ఇంతటి దయనీయ పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం, వైద్యరంగంలో తెలంగాణా రాష్ట్రం దేశంలో బేష్ అని చెప్తున్నా హరీష్ రావుకు ఈ సంఘటన కనబడటం లేదా అని, వైద్య మంత్రిగ హరీష్ రావు పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, కొయేది నర్సింలు, ప్రతాప్ రెడ్డి, అంబికా సత్యనారాయణ, లవంగ రాజు, రఫిక్ ఖాన్, నర్సయ్య, ఫిరోజ్, రవి, రహ్మాన్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పూలు గుడిసె దగ్ధం


సర్వస్వం కోల్పోయిన కుటుంబం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలం లోని మల్లుపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన భాస్కర్ పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. శుక్రవారం రాత్రి వర్షం వస్తుందని పక్కన ఇంట్లో పడుకోవడం వలన ప్రాణం నష్టం తప్పింది. ఈ ప్రమాదంలో వంట సామాగ్రి, దుస్తులు, ఇతర వస్తువులు, ఖర్చులకోసం దాచుకున్న 12,000 నగదు పూర్తిగా కాలిపోయినట్టు బాధిత కుటుబీకులు ఆదేవనద వ్యక్తం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డబుల్ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-మద్నూర్

నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలంలోని మల్లాపూర్ గ్రామం లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచ్ ధర్మవ్వ, డోంగ్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేషాక్ పాటిల్ , సొసైటీ వైస్ చెర్మన్ విజయ్ పాటిల్ తదితరులు కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాన్కరే సంజు, మల్లాపూర్ యూత్ అధ్యక్షులు బాలు, మల్లాపూర్ బిసి సెల్ అధ్యక్షులు సంతోష్, కుర్మసంగం అధ్యక్షులు రాజు, వార్డ్ నెంబర్ యల్లప్ప, రైతు బందు అధ్యక్షులు బాబుమియా ,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి. వైజయంతి ఆదేశాల మేరకు శనివారం ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.లక్ష్మీ నర్సయ్య అధ్యక్షతన జిల్లాలోని న్యాయస్థానాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్లలో సమీక్ష నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈడి అధికారాలు పాటిస్తున్న విధులు, పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించే విధానం, తప్పు చేసిన నేరస్థులకు శిక్ష పడేటట్లు ఎలక్ట్రానిక్ మీడియా సాక్ష్యాలను సేకరించాలని తెలిపారు. సదస్సులో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రవిరాజ్, ఏలేటి కవిత రెడ్డి, పి. వసంత, డాక్టర్ సమ్మయ్య, అవారి రమేష్, అదనపు ప్రాసిక్యూటర్లు, ఎండి రహీంఉద్దీన్, భూసారపు రాజేశ్ గౌడ్, చిదిరాల రాణి, డి. వీరయ్య అశోక్, శివరామ్ నాయక్, యం.కె. నరేందర్ పాల్గొన్నారు.

ఆలయానికి రూ.25 వేల విరాళం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయంగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కోరే నర్సయ్య, ప్రతిభ దంపతులు రూ. 25 వేల విరాళం అందజేశారు. మేరకు శనివారం విరాళం మొత్తాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోరే నర్సయ్య ప్రతిభ దంపతులను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. విరాళం అందజేసిన దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, చింత గణేష్, నరేందర్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక విన్యాసాలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవలశాఖ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శనివారం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది రైల్వేస్టేషన్, బస్టాండ్, రిలయన్స్ మాల్, బైపాస్ రోడ్డులలో అగ్నిమాపక విన్యాసాలు అవగాహన సదస్సులు నిర్వహించారు. మేనేజర్ ఆనంద్ తోటి సిబ్బంది అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. జిల్లా అగ్నిమాపక అధికారి పి.నర్సింగారావు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

15రోజుల్లో వైద్యసిబ్బందిని కేటాయిస్తాం

- జిల్లా సంయుక్త పశువైద్యాధికారి జగన్నాథ చారి
- గ్రామీణ పశువైద్యశాల తనిఖీ

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని గ్రామీణ పశువైద్యశాలను జిల్లా సంయుక్త పశువైద్యాధికారి జగన్నాథ చారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ,మండల నాయకులు ఆయనను కలిసి మాట్లాడుతూ..గ్రామీణ పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుందని, పశువులకు వైద్యం అందించేందుకు నూతన భవనం కావాలని కోరారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి నూతన పశువైద్య భవనాన్ని అతి త్వరలో నిర్మింపజేసేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. అలాగే రైతులు మాట్లాడుతూ.. మండలంలో తగినంత మంది వైద్యసిబ్బంది లేరని, పశువులకు సరైన సమయంలో వైద్యం అందక కొన్నిసార్లు మరణిస్తున్నాయని ఆయనకు తెలిపారు. 15 రోజుల్లోగా పూర్తి వైద్య సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా మండలానికి 203 గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయని, గొర్రెలు మంజూరైన వారు కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసి సంబంధిత పశు వైద్యాధికారికి అందించాలని, 15 రోజుల్లోగా గొర్రెల యూనిట్ల పంపిణీ ప్రక్రియ జరుగుతుందని జిల్లా వైద్యాధికారి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, ఏర్గట్ల పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, నాయకులు గుల్లే గంగాధర్, మండల పశువైద్యాధికారి గౌతమ్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాజ్యలక్ష్మి, ఎల్ఎస్ఏ గంగాధర్, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా పశువైద్యాధికారి జగన్నాథచారి

'పెన్షన్ ప్రమాదంలో పడింది'

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశంలో, రాష్ట్రంలో పెన్షనర్లు రోజుకి రోజుకు పెరుగుతున్నారని, దీని మూలంగా పెన్షన్లఖర్చు పెరుగుతుందని, ఇది బడ్జెట్‌పై ప్రభావం చూపుతోందని చెబుతూ పెన్షన్ల ఖర్చు తగ్గించుకోవడం కోసం పెన్షన్లలో సంస్కరణలు తీసుకురావటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వక్తలు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమూర్తి అధ్యక్షతన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలు శనివారం ప్రారంభమయ్యాయి. సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని, సకాలంలో డిఏలు మంజూరు చేయక, నగదు రహిత వైద్యానికి తిలోదకాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఈపీఎస్ పెన్షనర్లకు నెలకు 9వేల రూపాయలు చెల్లించాలని, పే రివిజన్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని , డిమాండ్ చేశారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి, ప్రభాకర్ నాయర్, రంగయ్య ,జనార్ధన్ రెడ్డి, అరుణ తదితరులు మాట్లాడారు.

అక్రమ కట్టడాల పరిశీలన



కట్టడాలను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కోటార్మూర్ 63వ జాతీయ రహదారి పక్కన నిజాంసాగర్ కాల్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా చేపడుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) భాను ప్రకాష్ శనివారం పరిశీలించారు. నిజాంసాగర్ కాల్వ స్థలాన్ని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రహరి గోడ నిర్మిస్తున్నారు. కాల్వ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని గతంలో నీటిపారుదల శాఖ అధికారులు నోటీసులను అతికించారు. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అదునుగా భావించి రియల్ ఎస్టేట్ వ్యాపారి కాల్వ స్థలంలో సిమెంట్ పిల్లర్లతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాడు. కోట్ల రూపాయల విలువ గల నిజాంసాగర్ కాల్వ స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మిస్తున్న వైనాన్ని పత్రికలలో ప్రచురించడంతో అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ ఈఈ భాను ప్రకాష్, డిఈ కృష్ణమూర్తి, ఏఈ పవన్ కాల్వ స్థలంలో అక్రమ కట్టడాన్ని పరిశీలించారు. కాల్వ స్థలంలో అక్రమంగా పిల్లర్లతో ప్రహరీ గోడ నిర్మిస్తున్న విషయాన్ని కలెక్టర్ తో పాటు నీటిపారుదల శాఖ సిఈ, ఎస్ఈ లకు నివేదిక పంపిస్తామన్నారు. అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన వారు అన్నారు.

మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



మహాసభల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-సిరికొండ

ఈ నెల 25,26,27 తేదీల్లో ఆలేరులో జరగబోయే తెలంగాణ రాష్ట్ర 2వ మహాసభలు విజయవంతం చేయాలని శనివారం మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.భాస్కర్ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతును ఆదుకోవాలనీ, పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీ లకు కూలిరేట్లు పెంచాలని, పంటలకు ఉచితంగా ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. అధికసంఖ్యలో ప్రజలు హాజరై విజవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బి గంగారెడ్డి, శివ్వయ్య, నడ్పిన్న, రాజన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్త పరిస్థితుల మధ్య విగ్రహం ఏర్పాటు

- మోహరించిన పోలీసులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రాజారాం నగర్ కాలనీలో శనివారం ఉద్రిక్త పరిస్థితుల మధ్య విగ్రహం ఏర్పాటు తీవ్ర చర్చనీయాంశమైంది. స్థల విషయమై గత కొన్ని నెలలుగా రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతుంది. అప్పటి మంత్రి అర్గుల్ రాజారాం విశ్వ బ్రాహ్మణ ఆలయానికి 400 గజాలు కేటాయించిన స్థలంలోనే వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని నెలకొల్పామని విశ్వబ్రాహ్మణ సంఘం మొదటి పంత అధ్యక్షుడు శ్రీహరి, కోశాధికారి సొక్కుల రాజ్ కుమార్, రెండవ పంత అధ్యక్షుడు నర్సయ్య, కోశాధికారి మల్లికార్జున్, సర్వ సంయుక్త కార్యదర్శి రవి ప్రసాద్ తెలిపారు. బుడగ సంఘం కులస్తులు తమ స్థలాన్ని కబ్జా చేసుకుని కళ్ళు దుకాణం ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైందని వారన్నారు. విగ్రహ ఏర్పాటుతో విశ్వ బ్రాహ్మణులు, బుడగ జంగం కులస్తుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోంది. ఈ విషయం తెలుసుకున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు, ఎస్సైలు రాము, శివరాం నాయక్ పోలీసులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరు వర్గాలను నచ్చ చెప్పి వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఇరు వర్గాలకు ఎస్ హెచ్ ఓ సురేష్ బాబు సూచించారు.



విగ్రహం ఏర్పాటుచేసిన విశ్వబ్రాహ్మణులు

సీపీఆర్‌తో మనిషి బతికే అవకాశం ఉంది

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లా ట్రేనింగ్ టీం, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆధ్వర్యంలో కార్డియో పల్మనరీ రిసిసిటేషన్ (సిపిఆర్) ఆటోమేటిక్ ఎక్సర్నల్ డిఫిబ్రిలేటర్ (ఎఈడి) శిక్షణా కార్యక్రమాన్ని హెల్త్ ఎడ్యుకేటర్ వేణు శనివారం నిర్వహించారు. ఇందల్ వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ తూకారాం రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ అవసరమైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు ఉన్నదని అన్నారు. గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు మెదడు, ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవించ`వచ్చని పేర్కొన్నారు. చాతిని నొక్కడం మరియు రిస్కుస్వాసను అందించడం ద్వారా శరీరమంతా ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని అంది స్తుందని, ఇది మెదడు ఇతర అవయవాలకు ఆక్సిజన్‌ను అందించడంలో సహాయ పడుతుందని వివ రించారు. మనిషి బతికే అవకాశం పెంచుతుందని, సిపిఆర్ అనేది కృత్రిమ శ్వాసలను ఇవ్వడం, ఛాతిని నొక్కడం తద్వారా గుండె శరీర లోని మిగిలిన భాగాలకు రక్తాన్ని పంపు చేయగలదని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు ఆగిపోయిన తర్వాత ఒక వ్యక్తి సజీవంగా ఉంచడానికి సహాయపడుతుందన్నారు. చాతిని నొక్కడం ద్వారా గుండె నుండి శరీర భాగాలకు రక్త ప్రసన్న అందించడం మొదటి దశ, రెండవ దశలో నైపుణ్యం ద్వారా వాయు మార్గాన్ని తెరవడం, దీనిలో 30 సార్లు చాతిని నొక్కడం రెండుసార్లు వెంటిలేషన్ చేస్తారని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, పిహెచ్ఎన్ ఎలిజబెత్, ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్మికుల పేర్ల నమోదు రికార్డు సిద్దిపేట్‌కు బదులిచేయవద్దు



ఏసీఎల్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బీడీ ఫ్యాక్టరీలో కార్మికుల పేర్ల నమోదు రికార్డు సిద్దిపేట్‌కు బదులించడం సరైంది కాదని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఠాకూర్ సౌదేకర్ బీడీ ఫ్యాక్టరీ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎసిఎల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ఠాగూర్ బీడీ ఫ్యాక్టరీలో కార్మికుల పేర్ల నమోదు రికార్డు సిద్దిపేట్‌కు బదులించడం సరైంది కాదని అన్నారు. తక్షణం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, యాజమాన్యాన్ని కోరారు. అలాగే ప్రతి బీడీ కార్మికురాలికి నెలకు 26 రోజుల పని దినాలు కల్పించాలని, మంచి తునికి ఆకు, దారం సరిపడా ఇవ్వాలని తెలిపారు. బీడీ కార్మికులకు గత ఏడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కిషన్, జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యక్క, ముత్తన్న, మురళి, లక్ష్మి, సావిత్రి, జమున, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం : సీపీఐ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నగరంలో సమస్యల పరిష్కారానికై నిరంతర పోరాటం అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. శనివారం సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ సమావేశం రంజిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ నగరంలోని 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొన్న సమస్యల పైన పోరాటాలు నిర్వ హించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నగర అభివృద్ధికి సుమారు వెయ్యి కోట్ల నిధులు కేటాయించినట్లు ప్రకటనలు జారీ చేసిందని తెలిపారు. ఇక్కడ అభివృద్ధి ఎంత జరిగిందో ఎలాంటి నాణ్యత ఉన్నదో తెలుసుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ నాయకులపై ఉన్నదని అన్నారు. జాతీయ కమిటీ పిలుపుమేరకు బీజేపీ హటావో దేశ్‌కో బచావో కార్యక్రమాన్ని విజయవంతంకోసం ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకుని పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిజామాబాద్ అర్బన్ కార్యదర్శి వై.ఓమయ్య, కార్యవర్గ సభ్యులు పి ముత్యాలు, రంజిత్, రఘురాం, రమేష్, హనుమాన్లు, అనిల్, సురేష్, భానుచందర్, బాల్ లింగం, గంగాధర్, సాయిలు, భాగ్యలక్ష్మి, కవిత పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

బాధితుడికి 50వేల ఆర్థిక సహాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న ఇమ్మడిగోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బాధితులకు తన వంతుగా ఆర్థిక సాయం అందజేస్తూ వారికి అండగా నిలవడమే తన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి అన్నారు. రామన్నపేటలో జరిగిన దాడిలో గాయపడిన ముదిరాజ్ కులస్తునికి ఇమ్మడి గోపి శనివారం ఆర్మూర్‌లోగల ఎంజె ఆసుపత్రిలో పరామర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి తనవంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి మాట్లాడుతూ తన పుట్టిన గ్రామంలో కానీ ఇతర చోట్ల కాని ఎవడైనా ఆపదలో ఉన్నప్పుడు ఆ కుటుంబానికి తనవంతుగా ఏదో సహాయం చేయాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడతానన్నారు. ఆర్థికసాయం అందజేయడం పట్ల బాధిత కుటుంబం ఇమ్మడి గోపికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని నాగేంద్ర నగర్ గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా వచ్చిన 10 లక్షల రూపాయలతో గ్రామంలోని ఎస్సి కాలనీలో శనివారం సర్పంచ్ మంజుల బాలాజీ గౌడ్ కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాతరకొండ శేఖర్, సతీష్, సందే శ్రీను, శ్రీకాంత్ గౌడ్, పెద్ద రాజేశ్వర్, బోడ పోషన్న, గడుచంద శేఖర్, బొల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

ఇఫ్తార్ ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

ఇఫ్తార్ విందు ఏర్పాట్లను అధికారులు, ప్రజా ప్రతినిధులు శనివారం పరిశీలించినారు. పట్టణ మార్కెట్ యార్డులో ఆదివారం సాయంత్రం అధికారికంగా జరిపే ఇఫ్తార్ విందు ఏర్పాట్లను తహసిల్దార్ వేణుగోపాల్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, బిఆర్అస్ సీనియర్ నాయకుడు పండిత్ ప్రేమ్, సుంకరి రవి,కౌన్సిలర్లు అతిక్ అహ్మద్, జహీర్ అలీ, ఫయాజ్ అలీ, రెహమాన్ అలీ,ఇంతియాజ్, ఆర్ఐ అశోక్ సింగ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రైతులకు వెన్నుదన్నుగా కేసీఆర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేశంలోని ఏ రాష్ట్రంలో అమలుకాని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తూ రైతులను అండగా ఉంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాటిపాముల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం ఇందల్ వాయి మండలంలోని అమ్సన్ పల్లి గ్రామానికి చెందిన బండ నర్సవ్వకు రైతు బంధు పథకంలో భాగంగా మంజూరైన ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని ఉపసర్పంచ్ రాజేశ్వర్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా తాటిపాముల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ బండ నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మంజూరైన ఐదు లక్షల ప్రొసిడగ్ కాపీని అందజేశామని తెలిపారు. ఉచిత విద్యుత్ అందిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నేరుగా రైతు ఖాతాలోనే డబ్బులు అందజేయడం హర్షణీయమన్నారు. రైతులు ప్రమాదవశాత్తు అనారోగ్యంతో మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండడానికి రైతు బీమా అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సతీష్, సంతోష్,గుండ్ల బాలయ్య, రాజు, నక్కబాలయ్య, కుమారుడు రామచందర్, బి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



రైతుబంధు ప్రొసింగ్ కాపీనీ అందజేస్తున్న బీఆర్ఎస్‌నాయకులు

కోటార్మూర్‌లో ఊర పండుగ ఉత్సవాలు



దేవతామూర్తులు తయారుచేస్తున్న వడ్రంగులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ లోని కోటార్మూర్‌లో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఊర పండుగ ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. శనివారం డప్పు చప్పుళ్లతో మంగళ వాయిద్యాలతో నూతన దేవతామూర్తుల తయారీ కోసం పూజారుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆదివారం జరపనున్న ఊర పండుగ ఉత్సవాల కోసం శనివారం రాత్రి వరకు నూతన గ్రామ ప్రతిమలను మామిడి కట్టెతో వడ్రంగి కులవృత్తుల చేత తయారు చేయిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. బోనాలతో గ్రామంలోని సార్గమ్మ వద్దకు ఊరేగింపుగా నూతన గ్రామ ప్రతిమలను తీసుకెళ్లినట్లు చెప్పారు. ఊర పండుగ ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, క్యాషర్ గంగా మోహన్, కార్యదర్శి మామిడి శ్రీకాంత్ రెడ్డి, సభ్యులు లక్కారం, పెద్ద నారాయణ పటేల్, సంతోష్ గౌడ్, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, గోల్డెన్ రాజన్న, సుమన్, పోశెట్టి, సాకలి రాములు, కావలి సాయన్న, గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు..

గ్రంథాలయంలో మౌలిక వసతులు మెరుగుపర్చాలి

- ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో మౌలిక వసతులు కొరత వల్ల విద్యార్థులు నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మౌలిక వసతుల కొరత గ్రంథాలయాన్ని వేధిస్తుందని తక్షణమే కలెక్టర్ జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు స్పందించి గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించి ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రంథాలయంలో ఉద్యోగాలకు సిద్ధమవుతున్న కొంతమంది విద్యార్థులుచ నిరుద్యోగులు గ్రంథాలయంలో ఉన్న సమస్యలను వేణురాజ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన శనివారం మధ్యాహ్నం గ్రంథాలయాన్ని సందర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గ్రంథాలయ అధికారులతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు మెరుగుపరచాలని, గ్రంథాలయంలో మూడు గదులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటికి తాళాలు వేసి ఉంచుతున్నారని తెలిపారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుండడంతో కూర్చోవడానికి స్థలంలేక గ్రంథాలయ ఆవరణలో చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారని అన్నారు. ఉన్న గదుల్లో కుర్చీలు, టేబుల్లు కూడా సరిగా లేవని తెలిపారు. తక్షణమే ఆ గదులను తెరవాలని ఆయన గ్రంథాలయ అధికారులను కోరారు. పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని కొన్ని సంవత్సరాల క్రితం వచ్చిన పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. నూతన సిలబస్‌తో పోటీ పరీక్షలకు అనుగుణంగా ఉన్న పుస్తకాలను తెప్పించాలని ఆయన కోరారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నడవాల్సిన లైబ్రరీ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని గ్రంథాల అధికారుల దృష్టికి తీసుకెళ్తే గ్రంథాలయంలో సిబ్బంది కొరత వల్ల సమయంలో మార్పులు చేయడం జరిగిందని చెప్పారన్నారు. గంథాలయంలో సరిపడా సిబ్బందిని నియమించాలని వారు కోరారు.అలాగే మౌలిక వసతుల కొరత గ్రంథాలయాన్ని వేధిస్తుందని గ్రంథాలయ ఆవరణలో చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని అలాగే గ్రంథాలయంలో సరైన వాష్‌రూం సదుపాయంలేక విద్యార్థులు ఇబ్బందికి గురవుతున్నారు. మౌలిక వసతులు కల్పించడంలో జిల్లా గ్రంథాలయ అధికారులు విఫలమయ్యారని పలుమార్లు పలువురు పాత్రికేయ మిత్రులు గ్రంథాలయం సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ గ్రంథాలయ అధికారుల నిర్లక్ష్యం చేయడంవల్ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉందని ఆయన పేర్కొన్నారు. తక్షణం కలెక్టర్, జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు స్పందించి జిల్లా ప్రాంతీయ గ్రంథాలయంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. లేకుంటే ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో కలిసి పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు అష్రఫ్, తెలంగాణ విశ్వవిద్యాలయ ఎన్ఎస్‌యూ.ఐ నాయకుడు సతీష్, తదితరులు పాల్గొన్నారు.